ప్రయాణికుల కిటకిట

జిల్లాలోని ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికులతో కిటకిటలాడాయి. రెండు వారాలపాటు దసరా సెలవులు రాగా విద్యార్థులు మంగళవారం ఇళ్ల ముఖం పట్టడంతో తీవ్ర రద్దీ నెలకొంది. జగిత్యాల ఆర్టీసీ ప్రాంగణంలో బస్సు ఎక్కేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు అవస్థలు పడాల్సి వచ్చింది.

- న్యూస్‌టుడే, జగిత్యాల విద్యానగర్



జగిత్యాల బస్టాండులో రద్దీ


డిజిటల్ కార్డుల కోసం
వివరాలు సేకరించాలి

జగిత్యాల, న్యూస్‌టుడే: కుటుంబ డిజిటల్ కార్డుల కోసం పక్కాగా వివరాలు సేకరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి మంగళవారం దృశ్య సమీక్ష నిర్వహించారు. జగిత్యాల నుంచి కలెక్టర్ బి.సత్యప్రసాద్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.గౌతంరెడ్డి, పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 3 నుంచి పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణం, ఒక గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కార్డుల కోసం వివరాలు సేకరించాలని.. ఈ నెల 8లోగా కార్యక్రమం పూర్తి చేయాలని మంత్రి చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని.. సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నందున.. సన్న, దొడ్డు రకాల ధాన్యం వేర్వేరుగా కొనుగోలు చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, రెండు పథకల పంపిణీ తదితర అంశాలపై సమీక్షించారు. డీపీవో రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా.. మన్నించు..!
కలగానే మీ ఆశయాలు

ఈనాడు, కరీంనగర్

బాపూ జీవితం అన్ని తరాలకు ఆదర్శం. ఆయన మాటలు అనునిత్యం అనుసరణీయం. మహాత్ముడు చూపిన మార్గం శిరోధార్యం. జాతిపితగా.. గాంధీ తాతగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఆయన కలలు కన్న స్వరాజ్యం ఎలా ఉండాలి..? ప్రస్తుతం ఎలా ఉంటోంది.? అసలు ఆయన చెప్పిందేంటి..? మనం చేస్తున్నదేంటి? ఆచరణలో చూపమన్నదేంటి? మనం అనుసరిస్తున్నదేంటి? స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు వసంతాలు దాటినా.. మహనీయుడి బోధనలు, సూక్తులు.. జీవిత చరిత్రలోని మధురిమలు మాటలకే పరిమితమవుతున్నాయి.. ఆయన మాటల బాటలో మనమే విధంగా పయనిస్తున్నామనేందుకు మచ్చుకు కొన్ని ఇలా..



హత్యలు.. దాడులూ..!



అహింసయే ఆయుధమని గాంధీజీ ఆచరణలో చూపారు. ఆయన మాటలు పెడచెవిన పెడుతూ నేడు పలువురు హింసా మార్గంలో నడుస్తున్నారు. కన్నకొడుకు తల్లిదండ్రులను, భార్య భర్తను హతమార్చే ఉదంతాలు ఉమ్మడి జిల్లాలో నిత్యకృత్యమవుతున్నాయి. క్షణికావేశంలో కోపతాపాల్ని పెంచుకుంటున్నారు. భూతగాదాలకు, ఆర్థిక లావాదేవీలకు గొడవ పడుతూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. హత్యలు దోపిడీలు, ఆస్తుల విధ్వంసాలు, భయానక పరిస్థితులు పల్లె, పట్టణాల్లో రోజూ కనిపిస్తున్నాయి. 2023లో 103, ఈ ఏడాదిలో ఇప్పటివరకు 80కిపైగా హత్యలు జరగడం పరిస్థితికి అద్దం పడుతోంది. మాట్లాడుకుంటే ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చు. ఆ దిశగా అందరూ అడుగులు వేయాలి.

అతివకు రక్షణేది?



అర్ధరాత్రి వేళ ఎలాంటి భయం లేకుండా స్త్రీ తిరగగలిగే రోజు రావాలన్నది బాపూ ఆశయం. కానీ ఇందుకు భిన్నంగా ఉమ్మడి జిల్లాలో పరిస్థితులున్నాయి. అతివలపై అఘాయిత్యాల పరంపర పెరుగుతోంది. గృహహింస కేసులు సగటు రోజుకు మూడు నమోదవుతున్నాయి. అత్యాచారాలు, లైంగిక వేధింపులు, అపహరణ కేసులు 2023లో 1,850 నమోదయ్యాయి. చిన్నారులపై అత్యాచారాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సభ్యసమాజం తలదించుకునే విధంగా మహిళలకు ఇంటా బయట ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు చట్టాలు పక్కాగా అమలవ్వాలి. నేరాల అదుపునకు చర్యలుండాలి.

ఊరూరా మద్యం జోరు..

మద్యపాన నిషేధం అటకెక్కింది. పల్లెల్లో మద్యం ఏరులై పారుతోంది. 1,218 గ్రామాల్లో దాదాపుగా 5వేలకుపైగా గొలుసు దుకాణాలు మద్యం అమ్మకాల కోసం పుట్టుకొచ్చాయి. ప్రజల ఆరోగ్యం పాడవటంతోపాటు చిన్న కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. నాలుగు జిల్లాల పరిధిలోని 282 మద్యం దుకాణాల్లో రోజుకు సగటున రూ. 8 కోట్ల వ్యాపారం జరుగుతుందంటే మద్యానికి ఎంత బానిసలవుతున్నారో అర్థం చేసుకోవచ్చు. పలు గ్రామాల్లో మద్యపానం తీరుని వ్యతిరేకించిన ఉదంతాలున్నా.. చాలాచోట్ల మాత్రం మందు బాబులు తమ జోరుని ఆపడం లేదు. ఏడాదికి తాగి వాహనాల్ని నడిపే వారిపై 52 వేల కేసులు నమోదవుతున్నాయి.



అవినీతి పాళ్లు అధికమే..!

ఉమ్మడి జిల్లాలో అవినీతి శాఖోపశాఖలుగా విస్తరిస్తోంది. ఏడాదికి సగటున 15 మంది అధికారులు పనికోసం లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నారు. అనధికారికంగా అవినీతి సొమ్ము రోజుకు రూ. లక్షల్లో చేతులు మారుతోంది. నీతి నిజాయతీని మరిచి లంచగొండులుగా మారే వారి సంఖ్య అన్ని కార్యాలయాల్లో కనిపిస్తోంది. పని కావాలంటే పైసలు ముట్టజెప్పాలనే సంస్కృతి నేటి కాలంలో పెరుగుతుండటం గాంధీజీ ఆశయాలకు విరుద్ధం. అవినీతిని అరికట్టే దిశగా కలిసి కట్టుగా ప్రతి ఒక్కరు ఉద్యమించాలి.

'స్వచ్ఛ' బాటలో పారస్పృహ పెరగాలి

పరిశుభ్రతే దైవత్వం అన్న మహాత్ముడి ఆశయానికి అనుగుణంగా అడుగులు పడుతున్నా ఇంకా పరిస్థితి పూర్తిగా మారడం లేదు. స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛ దర్పణ్ జాతీయ అవార్డులను పలు పంచాయతీలు, పట్టణాలు అందుకుంటుండగా.. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్యం కరవై రోగాలు విజృంభిస్తున్నాయి. తడి, పొడి చెత్త సేకరణ మాటలకే పరిమితమవుతోంది. ప్రతి ఒక్కరూ పారస్పృహతో పరిశుభ్రత పాటిస్తేనే.. స్థానిక సంస్థలు ఆవైపుగా చర్యలు తీసుకుంటేనే సంపూర్ణ పారిశుద్ధ్యం సాధ్యం.

కార్యకలాపాలు నిలిపివేయండి!

డీసీఎంఎస్‌కు తాఖీదులు?

ఈనాడు, కరీంనగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ పాలకవర్గ కార్యకలాపాలు తక్షణమే నిలిపి వేయాల్సిందిగా సహకారశాఖ ఉన్నతాధికారులు తాఖీదులు జారీ చేసినట్లు తెలిసింది. సరైన కోరం లేకపోవడంతో ఇక మీదట ఆర్థిక లావాదేవీల నిర్వహణ సహా పాలనాపరంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకోకూడదనే ఆదేశాలిచ్చినట్లు సమాచారం. సుమారు నాలుగేళ్ల కిందట 10 మంది డైరెక్టర్లతో కూడిన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా ధర్మపురి పీఏసీఎస్ ఛైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికవగా.. వైస్ ఛైర్మన్‌గా కొత్తపల్లి వినియోగదారుల సంఘం ఛైర్మన్‌గా ఉన్న ఫక్రొద్దీన్ ఎన్నికయ్యారు. పాలకవర్గంలో మెజారిటీ డైరెక్టర్లంతా భారాస పార్టీ మద్దతుదారులే. వీరంతా 2020 ఫిబ్రవరి 28న పదవి బాధ్యతల్ని చేపట్టారు. డీసీఎంఎస్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యమయ్యారు.

సరైన కోరం లేక..

ప్రస్తుతం ఈ సొసైటీ పాలకవర్గం మనుగడకు అవసరమైన కోరం లేకపోవడంతో సహకార శాఖ ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చర్చ జరుగుతోంది. కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల్లోని ఎంపిక చేసిన కొన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఛైర్మన్‌లు ఇందులో డైరెక్టర్లుగా ఉన్నారు. అప్పట్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎంపిక విషయంలో రాజకీయంగా తర్జనభర్జన జరిగింది. భారాసలోనే పలువురు ఈ స్థానం కోసం పోటీ పడ్డారు. ఎట్టకేలకు అధిష్ఠానం ఆదేశాలతో శ్రీకాంత్‌రెడ్డికి ఛైర్మన్‌గా అవకాశాన్ని కల్పించారు. రామడుగు పీఏసీఎస్ ఛైర్మన్ వీర్ల వెంకటేశ్వర్‌రావు ఛైర్మన్ గిరికి పోటీ పడ్డారు. ఆ సమయంలో ఆయన్ని సముదాయించి కొన్నేళ్ల తరువాత ఇస్తారనే మాటలు వినిపించాయి. ఇటీవల కొన్నాళ్లుగా రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ సొసైటీలోని డైరెక్టర్లుగా ఉన్న పీఏసీఎస్ ఛైర్మన్లు కొందరు వివిధ కారణాలతో ఆ పదవి నుంచి వైదొలిగారు. అవిశ్వాస తీర్మానం కారణంగా నుస్తులాపూర్ (కరీంనగర్ జిల్లా), నర్సింగాపూర్ (రాజన్న సిరిసిల్ల జిల్లా) ఛైర్మన్‌లతో పాటు మరికొందరు వారి పదవిని కోల్పోయారు. ఒక డైరెక్టరు మరణించారు. మరో డైరెక్టరు వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేశారు. ఇలా ఒక్కొక్కరు దూరమవగా.. ప్రస్తుత పాలకవర్గంలో ఛైర్మన్, వైస్‌ఛైర్మన్‌లతో కలిపి కేవలం నలుగురే మిగిలారు. దీంతో సహకార శాఖ నిబంధనల ప్రకారం సరైన కోరం లేనందున ఈ పాలకవర్గం సమావేశాలు నిర్వహించొద్దని తేల్చిచెప్పినట్లు సమాచారం.

VIJETHA DEGREE & PG COLLEGE - ARMOOR
CPG CET-2024 Qualified Students
Choose **VIJETHA PG COLLEGE**
1-10-2024 to 4-10-2024
Few Management Seats Available
Course: M.Sc-Zoology, Nutrition, Computer, MA-Telugu
Contact:
9848011253
9490512234

ఎన్టీపీసీకి అవార్డుల పంట
9లో

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **RAMAGUNDAM BRANCH**

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
FT VZ	40	1,25,000	50,00,000
LT C	50	30,000	15,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT B	50	5,000	2,50,000
TT X	30	20,000	6,00,000

Please contact Branch Manager **Mr. V.NARESH,** for further details.
Mobile No. 8179797575, Landline: 08728-274886

జిల్లాలో 334 ఉపాధ్యాయ ఖాళీలు



ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న విద్యాధికారి

జగిత్యాల, న్యూస్‌టుడే: డీఎస్సీ ఫలితాలు వెలువడగా మంగళవారం రాత్రి మెరిట్ జాబితా వెల్లడైంది. జిల్లాలో 334 ఉపాధ్యాయ ఖాళీలుండగా 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేశారు. వారిలో మెరిట్ ప్రకారం ఉద్యోగాలకు ఎంపిక చేసి ఈ నెల 9 వరకు నియామకపత్రాలు ఇస్తారు. జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 99 ఉండగా భాషా పండిట్లు 39, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు 8 మంది, ఎస్జీటీలు 161, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేటర్స్ 05, ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేటర్స్ 22 ఖాళీలున్నాయి.

నేటి నుంచి ధ్రువపత్రాల పరిశీలన

జిల్లాలో డీఎస్సీ అభ్యర్థులకు మంగళవారం జరగాల్సిన ధ్రువపత్రాల పరిశీలన.. మెరిట్ జాబితా వెల్లడిలో ఆలస్యం కారణంగా బుధవారానికి వాయిదా పడింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి గీతా విద్యాలయం సమీపంలోని టీచర్స్ భవన్ (డీసీఈబీ)లో ఎస్జీటీలకు ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. 3వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్జీటీలతోపాటు స్పెషల్ ఎడ్యుకేటర్స్.. 4న అన్ని రకాల స్కూల్ అసిస్టెంట్స్.. 5న భాషా పండిట్లు, పీఈటీలతోపాటు హాజరు కాని వారి అన్ని కేటగిరీల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు.

తేలికపాటి వర్ష సూచన

జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: రాగల అయిదు రోజుల్లో ఉమ్మడి జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి వర్షం కురిసే అవకాశముందని పొలాస పరిశోధన స్థానం సాంకేతిక అధికారిణి బి.శ్రీలక్ష్మి తెలిపారు. ఉష్ణోగ్రతలు కనిష్ఠంగా 23-25, గరిష్ఠంగా 34-35 డిగ్రీల సెల్సియస్ వరకు, గాలిలో తేమ 52-89 శాతంవరకు నెలకొంటుందని పేర్కొన్నారు.

పట్టుబట్టి.. కొలువు కొట్టి

వారంతా ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని కలలుగన్నారు. కుటుంబ పరిస్థితులు ఎలాగున్నా వారి లక్ష్యం మేరకు ముందుకు సాగారు. ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ పట్టుదలతో సన్నద్ధమయ్యారు. డీఎస్సీ పరీక్షలు రాసి తాజా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు పొంది ఆదర్శంగా నిలిచారు. – న్యూస్‌టుడే, యంత్రాంగం

నాలుగు కొలువులు



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేటకు చెందిన యువకుడు మూడు నెలల వ్యవధిలోనే నాలుగు కొలువులు సాధించి సత్తాచాటాడు. కుందారపు రాజం, లక్ష్మి దంపతుల రెండో కుమారుడు విజయ్.. 2017లో ఎమ్మెస్సీ, బీ.ఎడ్. పూర్తి చేశారు. 2019 నుంచి 2022 వరకు కథలాపూర్‌లోని ఓ ప్రైవేటు పాఠశాలలో గణితశాస్త్రం ఉపాధ్యాయుడిగా పని చేస్తూ సన్నద్ధమయ్యారు. గురుకుల ఫలితాల్లో ఒకేసారి టీజీటీ, పీజీటీ, జేఎల్ (గణితం) ఉద్యోగాలు సాధించాడు. డీఎస్సీ ఫలితాల్లో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌లో జిల్లా 5వ ర్యాంక్‌ను కైవసం చేసుకోవడంతో గ్రామస్థులు అభినందించారు. - న్యూస్‌టుడే, కోరుట్ల

కుటుంబ కష్టాలకు అధిగమించి..



కోరుట్ల పట్టణంలోని తోట గజానందం, రాజేశ్వరి దంపతులకు ముగ్గురు కుమార్తెలు. వీరిలో రవళి చిన్నమ్మాయి. తండ్రి గజానందం వయోభారంతో ఇంటిపట్టున ఉండగా, తల్లి రాజేశ్వరి బీడీలు చేస్తోంది. 2018లో బీఈడీ పూర్తి చేసిన రవళి.. కుటుంబ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆరేళ్లుగా ప్రైవేటు పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా పని చేస్తోంది. ఇంటి వద్దే పోటీ పరీక్షల కోసం సన్నద్ధమై తాజా ఫలితాల్లో ఎస్‌జీటీలో జిల్లా ద్వితీయ ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. స్కూల్ అసిస్టెంట్ గణితంలో 18వ ర్యాంకు, ఫిజిక్స్‌లో 3వ ర్యాంక్‌ను దక్కించుకుంది. ఒకేసారి మూడు పోస్టులకు అర్హత సాధించడంపై గొప్ప విషయమని పేర్కొంటూ అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

- న్యూస్‌టుడే, కోరుట్ల

ఇంటి వద్దే సన్నద్ధమై..



ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తూ.. డీఎస్సీ కోసం మూడు నెలలపాటు ఇంటి వద్దే సన్నద్ధమై ఉద్యోగం సాధించారు మల్యాలకు చెందిన రాజ్‌కుమార్. జిల్లాస్థాయిలో స్కూల్ అసిస్టెంట్ (ఆంగ్లం)లో రెండో ర్యాంకు సాధించారు. ఒబులాపూర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసే శ్రీనివాస్ సూచనలతో సన్నద్ధమయ్యానని.. అమ్మ అనూరాధ బీడీ కార్మికురాలని.. నాన్న నారాయణ దర్జీ పనిచేసి చదివించారని రాజ్‌కుమార్ వివరించారు. ప్రస్తుతం వృద్ధాప్యం కారణంగా తల్లిదండ్రులు తన వద్దే ఉంటున్నారన్నారు. ఉద్యోగం సాధించడం సంతోషంగా ఉందన్నారు.

- న్యూస్‌టుడే, మల్యాల

కల సాకారం..



కొడిమ్యాల మండలం చెప్యాలకు చెందిన మొదుగంపెల్లి లక్ష్మీరాజం ఉపాధ్యాయుడిగా (స్కూల్ అసిస్టెంట్) ఉద్యోగం సాధించి ఏళ్ల నాటి కలను సాకారం చేసుకున్నారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన ఈయన 2008లో కడప జిల్లాలో బీఈడీ పూర్తి చేశారు. ఎస్ఎస్ఏలో ఐఈఆర్‌టీ ప్రత్యేక ఉపాధ్యాయుడిగా పనిచేశారు. 2012లో ఏపీపీఎస్సీ ద్వారా వీఆర్ఏ ఉద్యోగం సాధించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఏలకు పదోన్నతులు కల్పించడంతో ప్రస్తుతం వేములవాడ పురపాలికలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. - న్యూస్‌టుడే, కొడిమ్యాల

రెండు ఉద్యోగాలు



కొడిమ్యాల మండలం అప్పారావుపేటకు చెందిన గరిగంటి రవి తెలుగు ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించాడు. రవి తండ్రి కాశీరాం రెండేళ్ల క్రితం చనిపోగా తల్లి ఇంటి వద్ద ఉంటోంది. 2012లో ఎంఏ తెలుగు ఉత్తీర్ణులై ప్రైవేటు ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే ఉద్యోగానికి సన్నద్ధం అయ్యారు. రెండు నెలల క్రితం గురుకుల టీజీటీ ఉద్యోగం సాధించిన రవి.. తాజాగా స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) ఉద్యోగానికి ఎంపికయ్యారు. - న్యూస్‌టుడే, కొడిమ్యాల

పీఈటీలో జిల్లా టాపర్



గొల్లపల్లి మండలానికి చెందిన అంకం అంజయ్య - సత్తమ్మ దంపతుల కుమారుడు శేఖర్.. డీఎస్సీ ఫలితాల్లో జిల్లా టాపర్‌గా నిలిచారు. ఒకేసారి రెండు ఉద్యోగాలకు ఎంపికై సత్తా చాటారు. ప్రస్తుతం ఈయన పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. పీఈటీలో 70.. పీడీలో 66 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు. మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చిన తనకు.. తల్లిదండ్రులు, భార్య ఆశ్రిత ఇచ్చిన ప్రోత్సాహం ఈ విజయానికి కారణమని తెలిపారు.

- న్యూస్‌టుడే, గొల్లపల్లి

ఎస్జీటీ విభాగంలో..



మండలంలోని లింగాపూర్‌కు చెందిన తడగొండ నరేష్ ఎస్జీటీ విభాగంలో జిల్లా 18వ ర్యాంకు, ఎస్సీ విభాగంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించారు. తండ్రి రాజయ్య, తల్లి రాజమల్లవ్వలు దినసరి కూలీలు. ఇటీవల ప్రకటించిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అర్హత పరీక్షలోనూ ప్రతిభ కనబరిచి జోన్ 32వ ర్యాంకు, ఎస్సీ విభాగంలో 5వ ర్యాంకు సాధించి ఉద్యోగ అర్హత సాధించారు. - న్యూస్‌టుడే, పెగడపల్లి



(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా... (10 AM TO 1 PM) జగిత్యాల 94400 23123 కోరుట్ల 9491324656 ధర్మపురి 94403 88638

ఇసుక రీచ్ ఏర్పాటుకు కసరత్తు

వందనం

మల్లాపూర్, న్యూస్‌టుడే: మల్లాపూర్ మండలం సాతారంలో ఇసుక రీచ్ ఏర్పాటుకు మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. 'ఇసుకాసురుల ఇష్టారాజ్యం' శీర్షికన గత నెల 28న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు.. సాతారం, వెంపల్లి పెద్దవాగుతోపాటు గోదావరి తీర ప్రాంతాలను పరిశీలించారు. సాతారం పెద్దవాగులో అనుకూలంగా ఉండటంతో అక్కడ త్వరలోనే రీచ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మైనింగ్ ఇన్‌స్పెక్టర్ తిరుపతిరావు తెలిపారు. ఆర్ఐ సురేశ్, రెవెన్యూ, మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయులను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

కోరుట్ల, న్యూస్‌టుడే: మహనీయులను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా పార్లమెంటు అభ్యర్థి నీలం మధులు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తుర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరపాండ్య కట్ట బ్రాహ్మణ విగ్రహాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ అరాచకాలను ఎదురించి పోరాడిన మహావీరుడు వీరపాండ్య కట్ట బ్రాహ్మణ అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని.. ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తోందని.. సాంకేతిక కారణాలతో మాఫీ కానీ అన్నదాతలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వివరించారు. ముదిరాజ్ సంఘ నాయకులు నర్సయ్యపల్లి మధు, శేఖర్, గంగభూమయ్య, ఆంజనేయులు, భాస్కర్, సురేశ్, లక్ష్మణ్, రాజేశ్, కాంగ్రెస్ నాయకులు నాగరాజు, హరిప్రసాద్, లింగంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



వీరపాండ్య కట్ట బ్రాహ్మణ విగ్రహావిష్కరణలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు మా యొక్క కస్టమర్లకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
మా యొక్క స్పెషల్స్: ★ ఫిష్ బిర్యాని ★ ప్రాన్స్ బిర్యాని ★ బొమ్మె, రవ్వు చేపల పులుసు ★ చికెన్ బిర్యాని
వివాహాది శుభకార్యమునకు ఆర్డర్‌పై తయారు చేయబడును.
Zomato, Swiggy Also Available

లక్కీ చేపల విందు
LUCKY Fish Feast
Near Shiva Theatre, Jyothinagar, Karimnagar
Cell: 97041 20809, 97016 78741, 76609 33733

ఖాదీ ఉద్యోగులకు, చేనేత కార్మికులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గాంధీ జయంతి శుభాకాంక్షలు
శ్రీమతి సురభి వాణీదేవి MLC, చైర్‌పర్సన్, వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్
శ్రీ కటంగూరి రామచంద్రారెడ్డి వైస్‌చైర్మన్, వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్
శ్రీ వాడితెల కిషన్‌రావు మెంబర్ సెక్రెటరీ, వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్
బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా అక్టోబర్ 1 నుండి 31వ తేదీ వరకు ఖాదీ వస్త్రాలపై 40% ప్రత్యేక తగ్గింపు
వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్
(K.V.I.C. MSME, Govt. of India)
బ్రాంచీలు: విజయవాడ, హైదరాబాదు, వరంగల్, ఖమ్మం, హన్మకొండ, భూపాలపల్లి, కరీంనగర్, జమ్మికుంట, హుజూరాబాద్, గోదావరిఖని, కాగజ్‌నగర్, వావిలాల, మొగుళ్లపల్లి, తొర్రూరు

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

24/7 EMERGENCY SERVICE 24 గంటలు అత్యవసర వైద్య సేవలు ICU సదుపాయం కలదు
16 వసంతాలు పూర్తి చేసుకొని 17వ వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రజలకు, శ్రేయోభిలాషులకు, బంధుమిత్రులకు, వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు.
డా॥ ఎల్.రవికాంత్ M.S. (E.N.T.) చెవి, ముక్కు, గొంతు మరియు అలర్జీ నిపుణులు
డా॥ ఎల్.శేషశైలజ M.D. (Med) కన్సల్టెంట్ ఫిజీషియన్
సదుపాయాలు:
బి.పి., షుగర్, థైరాయిడ్, అస్తమా, అన్ని జ్వరములు, చెవి, ముక్కు, స్వరపేటిక, గొంతు, అలర్జీ, ENT సంబంధించిన అన్ని సమస్యలకు వైద్య సదుపాయం, అన్ని రకాల జనరల్, గైనకాలజి, ఆర్థోపెడిక్, యూరాలజి, అన్ని ఎమర్జెన్సీ కేసులు, లాప్రోస్కోపిక్ సర్జరీలు, 24 గం॥ వైద్య సేవలు ICU, ల్యాబ్, X-Ray, EGG, అత్యాధునిక కోబ్లేటర్, FESS మైక్రోఇయర్ సర్జరీ, మైక్రోలారింజియల్ సర్జరీ PTA సదుపాయం
ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. ప్రధాన ఇన్సూరెన్స్ కంపెనీల క్యాష్‌లెస్ సదుపాయం కలదు.
Cashless Facility For Major Insurance Comanies
సాయి శరణ్య హాస్పిటల్స్ మల్టీస్పెషాలిటీ & క్రిటికల్ కేర్ సెంటర్
SAI SHARANYA HOSPITALS
MULTISPECIALITY & CRITICAL CARE CENTRE
ఇ.నెం. 2-8-206, సెవెన్ హిల్స్ ప్రక్క వీధి, డా॥ లక్ష్మణ్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ వెనుక, ముకరంపుర, కరీంనగర్.
సెల్: 92470 69080, 95736 38343, 94405 30640
Eenadu KNR 96764 66002

బతుకమ్మ వేడుకలు



జగిత్యాల: మానస స్కూల్‌లో వేడుకలు



ధర్మపురి మండలం నేరెళ్లలో..



కోరుట్ల జడ్పీహెచ్ఎస్‌లో..

జిల్లాలో మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన బతుకమ్మల వద్ద విద్యార్థినులు, ఉపాధ్యాయినులు, అధ్యాపకులు ఆడిపాడిన అనంతరం నిమజ్జనం చేశారు. **- న్యూస్‌టుడే యంత్రాంగం**



మెట్‌పల్లి పట్టణంలో..



రాయికల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో..



పాలాస జడ్పీ ఉన్నత పాఠశాలలో..

గల్ఫ్ కార్మికుల అండగా ప్రభుత్వం

సారంగాపూర్, జగిత్యాల: గల్ఫ్ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేక ఎన్ఆర్ఐ పాలసీ తీసుకొచ్చి అండగా నిలిచిందని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఎన్ఆర్ఐ పాలసీ ప్రకటించడంపై గల్ఫ్ కార్మికులతో కలిసి మంగళవారం బీర్‌పూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. అనంతరం జగిత్యాలలో ఈఎస్ఐ ఆధ్వర్యంలో పురపాలక కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించగా ఎమ్మెల్సీ హాజరయ్యారు. పుర ఛైర్‌పర్సన్ జ్యోతి, ఉమ్మడి జిల్లా ఈపీఎఫ్ కమిషనర్ తానయ్య, పుర కమిషనర్ సమ్మయ్య తదితరులున్నారు.



మందులు అందజేస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

బాపూజీపై అభిమానంతో విగ్రహం

మల్యాల, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీపై అభిమానంతో మల్యాల మండలం తక్కళ్లపల్లికి చెందిన మూలె మోహన్‌రెడ్డి అనే రైతు దాదాపు రూ.లక్ష వెచ్చించి తన అమ్మానాన్నల జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీ సమీపంలో గాంధీజీ విగ్రహాన్ని నిర్మించారు. దేశ స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ కీలకపాత్ర వహించారని మోహన్‌రెడ్డి వివరించారు.



తక్కళ్లపల్లిలో గాంధీ విగ్రహం వద్ద మోహన్‌రెడ్డి

వృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదే

జగిత్యాల, న్యూస్‌టుడే: వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. మంగళవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడారు. వయోవృద్ధుల చట్టం అమలు కోసం పోలీసుల సహకారం తీసుకుంటామని రాంబాబు అన్నారు. జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బోనగిరి నరేశ్, పురపాలక ఛైర్‌పర్సన్ అడువాల జ్యోతి, జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు హరిఅశోక్‌కుమార్, ధరూర్‌క్యాంపు కౌన్సిలర్ వొద్ది శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలు

జగిత్యాల వాణిజ్యం: జగిత్యాలలో జిల్లాస్థాయి రోల్‌ప్లే (సాంస్కృతిక పోటీలు) కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశ్, ఎలిగేటి రాజేంద్రప్రసాద్, సతీశ్, లక్ష్మణ్ తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు.



ఉపాధ్యాయులతో విజేతలు

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని, ప్రణాళికా ప్రకారం చదివితే తప్పకుండా లక్ష్యాన్ని చేరుకుంటారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన స్వాగతోత్సవంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపల్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: బీర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ సంఘ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ వి.రామక్రిష్ణ, నాగభూషణం, మల్లయ్య, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

మల్యాల, న్యూస్‌టుడే: మల్యాల ఠాణా కానిస్టేబుల్ తంగళ్లపల్లి వేదశ్రీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. పెగడపెల్లి, కొడిమ్యాల, మల్యాల ఠాణాల పోలీసు సిబ్బంది, జగిత్యాల జిల్లా మహిళా కానిస్టేబుళ్లు, వేదశ్రీ బ్యాచ్‌మేట్లు కలిసి రూ.2.34 లక్షల విరాళాలు సేకరించారు. ఆ డబ్బులను వేదశ్రీ కుమారుడు అకుల్ విద్యారామన్ పేరున పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండును మంగళవారం మృతురాలి తల్లి సుశీలకు అందజేశారు. ఎస్సై నరేశ్, ఏఎస్సై రుద్ర కృష్ణకుమార్, హెడ్‌కానిస్టేబుల్ మల్లారెడ్డి, అహ్మద్‌పాషా, భాస్కర్, నరేశ్, మహిళా కానిస్టేబుళ్లు జ్యోతి, లత, వనిత, సంఘవి పాల్గొన్నారు.



పోస్టల్ ఎఫ్‌డీ కార్డును కానిస్టేబుల్ తల్లికి అందజేస్తున్న ఎస్సై, సిబ్బంది

నేర వార్తలు

వివాహిత బలవన్మరణం

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల ఎలుకబావివాడలో మంగళవారం రాపల్లి సౌమ్య (25) బలవన్మరణానికి పాల్పడింది. స్థానికుల కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన సౌమ్యకు నాలుగేళ్ల క్రితం ఎలుకబావివాడకు చెందిన రాజేశ్‌తో వివాహం జరిగింది. మధ్యాహ్నం ఇంట్లో ఉరేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సౌమ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

బ్యాగు చోరీ

జగిత్యాల, న్యూస్‌టుడే: జగిత్యాల పాతబస్టాండ్‌లో మంగళవారం బ్యాగు చోరీకి గురైంది. బాధితురాలి కథనం ప్రకారం.. సారంగాపూర్‌కు చెందిన విజయలక్ష్మి స్వగ్రామానికి వెళ్లేందుకు జగిత్యాలలో ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా గుర్తుతెలియని వ్యక్తులు తన బ్యాగును కాజేశారు. అందులో రూ.లక్ష నగదు, తులం బంగారం ఉంది. విషయం తెలిసిన పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. సీసీ ఫుటేజీలు పరిశీలిస్తున్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

ధర్మపురి గ్రామీణం: విద్యుదాఘాతంతో రాజారంలో గేదె మృతి చెందింది. రైతు వేదిక సమీపంలో సర్వీస్ వైరు తెగి అక్కడే ఉన్న ఫెన్సింగ్ మీద పడటంతో మేతకు వెళ్లిన గేదె తాకడంతో విద్యుత్ షాక్‌కు గురైంది. గేదె విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని యజమాని రాజేషం తెలిపాడు. నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

సంక్షిప్తం

■ నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జగిత్యాల గ్రామీణం: చల్‌గల్ 33 కేవీ ఉప కేంద్రం పరిధిలో మరమ్మతు కారణంగా బుధవారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ రాజరెడ్డి తెలిపారు.

■ తనిఖీ

జగిత్యాల వ్యవసాయం: లక్ష్మీపూర్, కల్లెడ, పొలాస, సోమన్‌పల్లి, చల్‌గల్ గ్రామాల్లోని పంట ఉత్పాదకాల విక్రయ దుకాణాలను మంగళవారం జిల్లా వ్యవసాయాధికారిణి బి.వాణి తనిఖీ చేశారు. పలు పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

■ వయోవృద్ధుల దినోత్సవం

జగిత్యాల ధరూర్‌క్యాంపు: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జగిత్యాలలో సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన పలువురు వయోధికులను మంగళవారం సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్, విశ్వనాథం, ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

■ విద్యార్థుల ప్రతిభ

ధర్మపురి గ్రామీణం: విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ పాపులేషన్ ప్రాజెక్ట్‌లో దోనూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యం అనే అంశంపై విద్యారులు రిచిత, శ్రీనిధి, సంజన, విత్తేష్, సాత్విక్ రోల్‌ప్లేలో పాల్గొని ప్రతిభ కనబరిచారు.

రాయికల్: అల్లీపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఉమ్మడి జిల్లా స్థాయి అండర్-14 క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ప్రధానోపాధ్యాయుడు ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

మెట్‌పల్లి: వెల్లుల్లలో ప్రయోగిల్లు ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పది జట్లు పోటీపడగా మెట్‌పల్లి వాకర్స్ జట్టు విజేతగా, ఏఎస్ఆర్ తండా జట్టు రన్నర్‌గా నిలిచాయి.

మెట్‌పల్లి పట్టణం: ఇందిరానగర్‌కు చెందిన గోరుమంతుల హరిణి గిటార్ వాయిద్యంలో మెరిట్ సాధించింది. ట్రినిటీ కళాశాల లండన్ వారు నిర్వహించిన గిటార్ వాయిద్య పోటీల్లో మొదటి, రెండో లెవెల్‌లో మెరిట్ సాధించి నిర్వాహకులచే ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంది.

■ రైతు ధర్నాను విజయవంతం చేయాలి

జగిత్యాల పట్టణం: కలెక్టరేట్ వద్ద ఈ నెల 4న తలపెట్టిన రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని రైతు ఐక్యవేదిక రాష్ట్ర నాయకుడు పన్నాల తిరుపతిరెడ్డి కోరారు. జగిత్యాల మండల రైతులతో కలిసి పలు గ్రామాల్లో మంగళవారం సమావేశాలు జరిపారు.

■ స్వచ్ఛతా హీ సేవా

జగిత్యాల పట్టణం: జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి రహదారులను శుభ్రం చేశారు. కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, డైరెక్టర్ పల్లెర్ల నరేశ్, ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, ఎన్‌సీసీ కేడెట్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

మెట్‌పల్లి పట్టణం: గాంధీ జయంతిని పురస్కరించుకొని మెట్‌పల్లిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పలు చోట్ల స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు వైద్యులతో ఆరోగ్య పరీక్షలు చేయించి మందులను అందించారు. బల్దియా కమిషనర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

■ అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి

మెట్‌పల్లి పట్టణం: పట్టణంలోని డి-31 కెనాల్‌కు సంబంధించిన స్థలంలో భవన అక్రమ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని స్థానికులు కోరారు. ఈ మేరకు బల్దియా అధికారులకు వినతిపత్రం ఇచ్చారు.

■ సంఘాలు- నియామకాలు

సారంగాపూర్: నర్సింహులపల్లెలో పద్మశాలీ సేవా సంఘ అధ్యక్షుడిగా నరిమెట్ల సతీశ్, ప్రధాన కార్యదర్శిగా కడారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా నరిమెట్ల రాజేశ్, కోశాధికారిగా బొద్దుల నర్సయ్యలను, గౌరవ అధ్యక్షుడిగా బోగ సత్తన్నలను నియమించారు. కొల్వాయిలో గీత పారిశ్రామిక సంఘ అధ్యక్షుడిగా రంగు రాంచంద్రంగౌడ్‌ను ఎన్నుకున్నారు.

■ కించపర్చడం సరికాదు

జగిత్యాల: మహిళా మంత్రిని కించపర్చడం సరికాదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి శోభారాణి అన్నారు. మంగళవారం జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖకు మెదక్ జిల్లా పర్యటనలో ఎంపీ రఘునందన్‌రావు నూలుదండవేస్తే భారాస నాయకులు కించపరిచేలా మాట్లాడారని.. వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

■ ఉపాధ్యాయులకు సన్మానం

మల్లాపూర్: పాతదాంరాజుపల్లిలో ప్రధానోపాధ్యాయుడు గుర్రం రాజు, ఉపాధ్యాయులు నరేశ్, అనిల్‌లు బదిలీ అయిన సందర్భంగా మాజీ సర్పంచులు మైదాసు శ్రీనివాస్, మామిడాల గంగాధర్‌ల ఆధ్వర్యంలో సన్మానించారు.

■ సొమ్మసిల్లిన యువతి

జగిత్యాల విద్యానగర్: ధావన్‌పల్లి వెళ్తున్న బస్సులో 80 మందికి పైగా ప్రయాణికులు ఉండగా స్వల్ప తోపులాట చోటు చేసుకోవడంతో ఊపిరాడక ఓ యువతి సొమ్మసిల్లింది. కండక్టర్ సైతం బస్సు బయటకు వచ్చారు. ఇద్దరూ కోలుకున్నాక కొద్దిసేపటికి బస్సు తిరిగి బయలుదేరింది.

'కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో సన్నగిల్లిన విశ్వాసం'

కోరుట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాలనపై అవగాహన కరవైందని, అందుకే ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని కోరుట్ల ఎమ్మెల్యే డా.కె.సంజయ్ అన్నారు. మంగళవారం కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామ శివారులో భారాస వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు వన భోజనాలను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. మాయమాటలు నమ్మి కొందరు పార్టీని వీడినా భారాసకు ఏమీకాదని పేర్కొన్నారు. మాజీ ఎంపీపీ జవ్వాజి రేవతి, బొడ్డు బాలు, జలంధర్, గంగాధర్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహానికి నిధులెక్కడివి?

కోరుట్ల: పుర పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించేందుకు నిధులు లేవుకానీ.. మాజీ మంత్రి రత్నాకర్‌రావు విగ్రహ నిర్మాణానికి నిధులు ఎక్కడి నుంచి వచ్చాయని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ ప్రశ్నించారు. మంగళవారం కోరుట్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.35 లక్షల నిధులను కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల వార్డుల్లో మాత్రమే పెట్టడం సరికాదన్నారు. మెట్‌పల్లిలో రహదారి విస్తరణ కోసం ఖాదీబోర్డు భవనాలను తొలగిస్తే అక్కడ కాంగ్రెస్ నాయకులు బస్‌షెల్టర్ నిర్మాణం చేపడుతున్నారని దానిని వెంటనే నిలిపివేయాలని తెలిపారు.

ప్రాణాలకైనా రక్షణ కల్పించండి

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా జ్వరాలు విజృంభించి ప్రజల ప్రాణాలు పోతున్నాయని.. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోయినా..కనీసం ప్రజల ప్రాణాలను కాపాడాలని జగిత్యాల జడ్పీ మాజీ ఛైర్‌పర్సన్ దావ వసంత ప్రభుత్వాన్ని విమర్శించారు. జగిత్యాల భారాస కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు అయినా పాలన మెరుగు పడలేదన్నారు. సతీష్, గంగాధర్, మహేశ్, ఆనంద్‌రావు, మల్లేశం, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాన్ని నిలిపివేయాలి

మెట్‌పల్లి పట్టణం, న్యూస్‌టుడే: మెట్‌పల్లి పాతబస్టాండ్ వద్ద వెల్లుల్ల రోడ్డులో శ్మశాన వాటిక ఆర్చిని కూల్చి బస్‌షెల్టర్ నిర్మించడం సబబుకాదని భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేశ్‌లు అన్నారు. పనులను వెంటనే నిలిపివేయాలని పుర ఆర్ఐ అక్షయ్‌కి వినతిపత్రం అందించారు.

అర్హులందరికి రుణమాఫీ

కోరుట్ల, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తింపజేస్తుందని కోరుట్ల ఏఎంసీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డి అన్నారు. మంగళవారం కోరుట్లలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భారాస, భాజపా నాయకులు అసత్యపు ఆరోపణలతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. వైస్‌ఛైర్మన్ వెంకటేశ్‌గౌడ్, బాపురెడ్డి పాల్గొన్నారు.

బంగారం దుకాణానికి నోటీసులు

మెట్‌పల్లి, న్యూస్‌టుడే: మెట్‌పల్లి పట్టణంలోని ఓ బంగారు దుకాణానికి హైదరాబాద్‌కు చెందిన డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు నోటీసులు అంటించారు. గత నెల 28న సంబంధిత అధికారులు దుకాణానికి రాగా యజమాని అందుబాటులో లేకపోవడంతో దుకాణాన్ని సీజ్ చేసి అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఇంటెలిజెన్స్ పేరిట నోటీసులు అంటించి వెళ్లినట్లు సమాచారం. కాగా బంగారం జీరో దందా వ్యవహారమే కారణమని చర్చించుకుంటున్నారు.

అక్కాచెల్లెళ్లకు డాక్టరేట్

మెట్‌పల్లి పట్టణం, రాయికల్ పట్టణం: మెట్‌పల్లికి చెందిన అక్కాచెల్లెలు ఇద్దరు ఒకేసారి డాక్టరేట్ పట్టా పొంది ఆదర్శంగా నిలిచారు. బుక్కవాడలోని హోమియో వైద్యులు డా.వేముల శ్రీనివాస్-సాయిసుధాల కుమార్తెలు శరణ్య, హర్షిత.. తెలుగులో పీహెచ్‌డీ డాక్టరేట్‌ను హైదరాబాద్‌లోని కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్వహించిన 24వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు.



గవర్నర్ చేతుల మీదుగా పట్టాలు స్వీకరిస్తున్న అక్కాచెల్లెళ్లు

బంగారు పతకం

రాయికల్‌కు చెందిన శ్రీపతి మారుతి తెలుగు సాహిత్యంలో తాను చేసిన పరిశోధనలకుగాను బెస్ట్ థీసిస్ అవార్డుతోపాటు గోల్డ్ మెడల్ అందుకున్నారు. డాక్టర్ కె.కామేశ్వరీదేవి మెమోరియల్ అవార్డు పేరు మీదుగా ప్రదానం చేసే బంగారు పతకాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జగదీశ్వర్‌రావు, ఏఐసీటీఈ ఛైర్మన్ టి.జి.సీతారాం చేతుల మీదుగా అందుకున్నారు.



శ్రీపతి మారుతి

అధ్యాపకుడి తీరుపై ఆందోళన

కోరుట్ల: కోరుట్ల పట్టణంలోని ఓ ప్రైవేటు ఇంటర్మీడియట్ కళాశాలలో సరిగా చదవడం లేని మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిపై అధ్యాపకుడు సోమవారం చేయిచేసుకున్నాడు. మంగళవారం ఉదయం బాధిత విద్యార్థి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దఎత్తున కళాశాలకు చేరుకొని ఆందోళనకు దిగారు. సీఐ సురేశ్‌బాబు చేరుకుని శాంతింపజేశారు. దీనిపై విచారణ చేపట్టాలని ఎస్సైకి సీఐ ఆదేశించినట్లు సమాచారం.

కొండగట్టులో భక్తుల రద్దీ

మల్యాల, న్యూస్‌టుడే: కొండగట్టు అంజన్న ఆలయ పరిసరాలు మంగళవారం భక్తుల రద్దీతో సందడిగా కనిపించాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. హనుమాన్ జయంతి ఉత్సవాల సమయంలో మాత్రమే వేలాది దీక్షాపరులు కనిపించేవారు. మంగళవారం కూడా పెద్దసంఖ్యలో తరలివచ్చిన దీక్షాపరులు ఆలయ మండపంలో మాల విరమణ చేసి స్వామివారిని దర్శించుకొని వెళ్లారు.

Since 1999
Our Second Branch
1st ANNIVERSARY Celebration
బతుకమ్మ, దసరా మరియు దీపావళి పండుగల సందర్భముగా సరికొత్త స్టాక్
A House of Pure Silk Fabrics
SRIVANI Matching & Dress Material
Opp. SBH ATM, Rajeev Chowk to Telephone Bhavan Road, KARIMNAGAR.
Opp. Nikhil Hospital, Girls College Road, Osmanpura, KARIMNAGAR.
Mobile : 98482 39667

(c) eenadu

ఎన్టీపీసీకి అవార్డుల పంట

పలు రాష్ట్రాల పరిశ్రమలతో పోటీపడి విజేతగా..



ఎన్టీపీసీ సోలార్ ప్లాంటు అంతర్జాతీయ ఎనర్జీ అవార్డును స్వీకరిస్తున్న ఈడీ కేదార్ రంజన్‌పాండు

న్యూస్‌టుడే, జ్యోతినగర్(మార్కండేయకాలనీ)

ఎన్టీపీసీ రామగుండానికి అవార్డుల పంట పడింది. పరిశ్రమలు ఉన్నత స్థానాల్లో నిలవాలంటే అధికారి మొదలు కార్మికుల వరకు అంకిత భావంతో పనిచేస్తేనే సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తోంది. దీనికి అనుగుణంగానే ఎన్టీపీసీ ఉన్నతికి ఉద్యోగులు పాటుపడుతున్నారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో గత 8 నెలల వ్యవధిలో ఎన్టీపీసీ 9 అవార్డులు కైవసం చేసుకుంది. ఇతర రాష్ట్రాల పరిశ్రమలతో పోటీపడి ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచింది.



సాధించిన అవార్డులు..

- న్యూదిల్లీలో జరిగిన ఎకనామిక్ టైమ్స్ ఎనర్జీ లీడర్‌షిప్ 2024 అవార్డు ప్రదానోత్సవంలో ఎన్టీపీసీ రామగుండానికి ఎనర్జీ కన్జర్వేషన్ ఇండస్ట్రీస్ అవార్డు దక్కింది. పవర్ ఎక్సలెన్స్‌లో విజయం సాధించినందుకు, ఇంధన రంగాల్లో ముందుంటూ సంస్థ అభివృద్ధికి కృషి చేసినందుకుగాను.. ఈ అవార్డును కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి సెప్టెంబరు 26న అందజేశారు.
- పలు రాష్ట్రాలతో పోటీపడి కొత్త ఆవిష్కరణలు, నూతన అంశాలను వివరిస్తూ.. ఇంధన అభివృద్ధికి కృషి చేసినందుకుగాను పవర్ విభాగంలో ఎనర్జీ కంపెనీ అవార్డును రామగుండం ఎన్టీపీసీ కైవసం చేసుకుంది.
- కోజికోడ్‌లోని తాజ్‌గేట్‌వేలో ఇటీవల నిర్వహించిన జాతీయ అవార్డు ప్రదానోత్సవంలో మూడు బంగారు, రెండు కాంస్య అవార్డులు సైతం దక్కించుకుంది. ఆగస్టు 25న ఎన్టీపీసీ రామగుండం పరిధిలోని గ్రామీణ క్రీడల నైపుణ్యం, సామాజిక అవగాహన యాడ్ ఫిల్మ్, హెచ్‌ఆర్ వైవిధ్యం, ప్రజా అధారిత అభ్యాసాలు, సీఎస్‌ఆర్ ఆవిష్కరణలో సత్తాచాటినందుకు అవార్డులు కైవసం చేసుకుంది.
- ఎన్టీపీసీ రామగుండం సోలార్ ప్లాంటుకు మార్చి 15న అంతర్జాతీయ ఎనర్జీ అవార్డు దక్కింది. ఇటీవల హైదరాబాద్‌లోని సౌర ఎనర్జీ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో నీటిలో తేలియాడే అతిపెద్ద సోలార్ ప్లాంటు విద్యుత్తు ఉత్పత్తి నిర్వహణపై సౌర ట్రయిల్ బ్లేజర్స్ అవార్డుతోపాటు.. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లోని 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటుకు ఈ అవార్డు లభించింది.
- ఆరో జాతీయ ఎనర్జీ సమితి ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఎన్టీపీసీ రామగుండంలోని 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు.. ఫిబ్రవరి29న 'సస్టెయినబుల్ అండ్ రెజిలియెంట్ ఎనర్జీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్'(ఎస్‌ఆర్‌ఈఐ) అవార్డు కైవసం చేసుకుంది. మే 23న పీఎంఐ వేదికపై ఇటీవల జరిగిన పవర్ క్విజ్ పోటీల్లో ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ప్రాజెక్టులు విజేతలుగా నిలిచి అవార్డు, బహుమతి పొందారు.




జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్న జట్టు(పాత చిత్రం)

క్రీడా మెరుపులు

బాస్కెట్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు జగిత్యాల విద్యార్థులు

న్యూస్‌టుడే, జగిత్యాల క్రీడావిభాగం



జగిత్యాలకు చెందిన పలువురు విద్యార్థులు బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా క్రీడా పోటీల్లోనూ రాణిస్తున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, వ్యాయామ ఉపాధ్యాయుల మార్గదర్శనంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో పలువురు క్రీడాకారులు 'న్యూస్‌టుడే'తో తమ అభిప్రాయాలు పంచుకున్నారు. ఆ వివరాలు..

ఆరేళ్లుగా సాధన



జగిత్యాలకు చెందిన **పూరెల్ల కావ్యశ్రీ**కి మొదటి నుంచి క్రీడలంటే మక్కువ. బాస్కెట్‌బాల్ క్రీడలో ప్రత్యేకత సాధించింది. కూకట్‌పల్లి జేఎన్‌టీయూలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతోంది. తండ్రి శ్రీనివాస్‌గౌడ్ వ్యాపారి కాగా, తల్లి లావణ్య గృహిణి. ఆరేళ్లుగా నిత్యం ఉదయం, సాయంత్రం గంటన్నర చొప్పున క్రమం తప్పకుండా సాధన చేస్తోంది. పీఈటీల నుంచి మెలకువలు నేర్చుకొని పదిసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది. ఒకసారి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన కావ్యశ్రీ జట్టును ముందు వరుసలో నిలపడంలో కీలక పాత్ర పోషించింది. సివిల్స్ సాధించడమే లక్ష్యమని పేర్కొంది.

ఐఏఎస్‌గా సేవ చేస్తా



జగిత్యాల పట్టణం పోచమ్మవాడకు చెందిన **కొక్కు మణికంఠ** బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తున్నాడు. తండ్రి లక్ష్మణ్ ప్రైవేటు ఉద్యోగి కాగా తల్లి భాగ్యలక్ష్మి బీడీలు చేస్తూ కుటుంబానికి అండగా ఉంటోంది. కరీంనగర్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తున్నాడు. నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా సాధన చేస్తూ బాస్కెట్‌బాల్ క్రీడపై పట్టు సాధిస్తున్నాడు. ఒకసారి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న మణికంఠ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఎన్‌సీసీ క్యాడెటుగా చురుకుగా వ్యవహరిస్తుండగా ఐఏఎస్ అధికారిగా సమాజానికి సేవలందిస్తానని చెప్పాడు.

చదువుతోపాటు క్రీడలు



జగిత్యాలకు చెందిన చెన్నాడి శరణ్య చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోంది. హైదరాబాద్‌లో సీబీఎస్‌ఈ పదకొండో తరగతి చదువుతున్న శరణ్య బాస్కెట్‌బాల్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎదిగింది. తండ్రి సత్తిరెడ్డి మందుల దుకాణం నిర్వహిస్తుండగా, తల్లి మధురిమ గృహిణి. వ్యాయామ ఉపాధ్యాయుల మార్గదర్శనంలో రెండు పూటలా సాధన చేస్తూ పట్టు సాధిస్తోంది. ఆరు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరచడంతో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో అవకాశం చేజిక్కించుకొని ప్రతిభ చాటింది. ఇండస్ట్రియల్ విభాగంలో ప్లాంట్ ఇంజినీర్‌గా స్థిరపడటం లక్ష్యమని పేర్కొంది.

ఐపీఎస్ లక్ష్యం



జగిత్యాల పట్టణానికి చెందిన **చంద్రపల్క కారుణ్యా సిలియా** బాస్కెట్‌బాల్ పోటీల్లో తన కంటూ ప్రత్యేకతను చాటుతోంది. హైదరాబాద్ కోఠి మహిళా డిగ్రీ కళాశాలలో బీఏ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లి ఎస్తేర్‌రాణి ప్రైవేటు ఉపాధ్యాయురాలిగా కుటుంబాన్ని పోషిస్తోంది. నిత్యం మూడు గంటల పాటు సాధన చేస్తూ ఆటపై పట్టు సాధిస్తోంది. పన్నెండు సార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా, జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచింది. ఐపీఎస్ అధికారిగా రాణించడం లక్ష్యమని చెప్పింది.

అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తా



జగిత్యాల పట్టణంలో తొమ్మిదో తరగతి చదువుతున్న **తుంగతుర్తి సంజన**కు బాల్యం నుంచే క్రీడలంటే అమితమైన ఆసక్తి. తండ్రి రవీందర్‌రావు ప్రైవేటు ఉపాధ్యాయుడు కాగా తల్లి త్రివేణి గృహిణి. ఇద్దరి ప్రోత్సాహంతో బాస్కెట్‌బాల్ పోటీల్లో రాణిస్తోంది. ప్రతి రోజు మూడు గంటల పాటు సాధన చేస్తూ పట్టు సాధిస్తోంది. ఒకసారి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడంతో పాటు పదిసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచింది. అంతర్జాతీయ పోటీల్లో రాణిస్తానని ఆత్మవిశ్వాసం వ్యక్తం చేసింది.

ఉమ్మడి జిల్లా డీడీవోపీగా శరత్



కరీంనగర్ న్యాయవార్తలు, న్యూస్‌టుడే: కరీంనగర్ ఉమ్మడి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ధరావత్ శరత్‌ను తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వారు నియమించారు. శరత్ గతంలో హుజూరాబాద్ అసిస్టెంట్ సెషన్ కోర్టులో అదనపు పీపీగా బాధ్యతలు నిర్వర్తించి, పదోన్నతిపై కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి కోర్టుకు బదిలీ అయ్యారు. ఇకపై శరత్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాసిక్యూటర్ల పరిపాలన బాధ్యతలు చూస్తారు. మహబూబ్‌నగర్ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఏపీపీగా ఉన్న రామ్‌బక్ష్ పదోన్నతిపై కరీంనగర్ జిల్లా కోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా బదిలీ కాగా ఆయన మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. హుజూరాబాద్ అసిస్టెంట్ సెషన్ కోర్టుకు ఇన్‌ఛార్జి అదనపు పీపీగా గౌరు రాజిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

పోక్సో కోర్టు పీపీగా కుమారస్వామి



కరీంనగర్ న్యాయవార్తలు, న్యూస్‌టుడే: కరీంనగర్ జిల్లా కోర్టులోని మొదటి పోక్సో (బాలికలపై అత్యాచారాలను నిరోధించడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన న్యాయస్థానం) కోర్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, న్యాయవాది పంజాల కుమారస్వామిని నియమిస్తూ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అక్కన్నపేట మండలం అంతక్కపేట గ్రామానికి చెందిన కుమారస్వామి రైతు కుటుంబం నుంచి వచ్చారు. జిల్లా కోర్టులో 2005 నుంచి న్యాయవాదిగా కొనసాగుతున్నారు. ఈయన నియామకంపై పలువురు న్యాయవాదులు హర్షం వెలిబుచ్చారు.

నేడు ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలు



కరీంనగర్ కొత్తపల్లి, న్యూస్‌టుడే: కరీంనగర్, జగిత్యాల బాక్సింగ్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో సబ్ జూనియర్, జూనియర్ బాలబాలికల ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ జిల్లాల అసోసియేషన్ కార్యదర్శులు సంపత్‌కుమార్, జి.శ్రీనివాస్ తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, ఫొటో, పుట్టినరోజు ధ్రువీకరణ పత్రంతో ఉదయం 8 గంటలలోపు హాజరుకావాలని సూచించారు. ప్రతిభ చాటిన క్రీడాకారులు ఈనెల 5, 6న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

ఎంగిలి పూల బతుకమ్మకు సర్వం సిద్ధం

ఒక్కేసి పువ్వేసి చందమామా.. అంటూ పూలతో తొమ్మిది రోజులు సందడి చేసే పూల పండుగ బతుకమ్మ రానే వచ్చింది. ఆడపడచుల సంబురమిది. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చుకొని మనసారా కొలుస్తూ ఆటాపాటలతో ఉత్సాహంగా గడుపుతారు. మహాలయ అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై దుర్గాష్టమితో నవరాత్రులతో ముగిసే పండుగే బతుకమ్మ. బుధవారం ఊరూరా.. వాడవాడలో ఆడుకొనేందుకు రెండ్రోజుల నుంచే పూల సేకరణతోపాటు ఇతరాత్ర ఏర్పాట్లతో ఇళ్లల్లో సందడి కనిపిస్తోంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం ఎంగిలి బతుకమ్మ వేడుకలను బ్రహ్మాండంగా నిర్వహించుకునేలా కూడళ్లను చదును చేశారు. లైటింగ్ సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే గ్రామీణ శ్రామికులు పూలను సేకరించి నగరంలో అన్ని ప్రధాన రహదారులతోపాటు మార్కెట్ రోడ్డులో విక్రయాలతో రహదారులు కిటకిటలాడాయి.

- న్యూస్‌టుడే, కరీంనగర్ సాంస్కృతికం



కరీంనగర్ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

నేడు జమ్మికుంట మార్కెట్‌కు సెలవు

జమ్మికుంట, న్యూస్‌టుడే: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం 35 ట్రాలీల కొత్తపత్తిని రైతులు విక్రయానికి తీసుకొచ్చారు. బిడ్డింగ్‌లో క్వింటాకు కనిష్ఠంగా రూ.6,000 గరిష్ఠంగా రూ.6,800 ధర పలికింది. 83 క్వింటాళ్ల బస్తాల కొత్తపత్తిని రూ.5,500 నుంచి రూ.6,700 దాకా వ్యాపారులు ఖరీదు చేశారు. సోమవారం కంటే తాజాగా కొత్తపత్తి ధర రూ.100 పెరిగింది. బిడ్డింగ్‌ను మార్కెట్ కార్యదర్శి మల్లేశం పరిశీలించారు. గాంధీ జయంతి, అమావాస్య సందర్భంగా బుధవారం మార్కెట్‌కు సెలవు అని ఆయన తెలిపారు.

గణనీయంగా సన్నాల సాగు

ఉమ్మడి జిల్లాలో రికార్డుస్థాయిలో వరి విస్తీర్ణం

ఈనాడు, సిరిసిల్ల
న్యూస్‌టుడే, జగిత్యాల ధరూర్‌క్యాంపు

వ్యవసాయశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఈ వానాకాలం రికార్డుస్థాయిలో వరి సాగులో కిరాగా సన్నగింజ రకాల సాగు భారీగా పెరిగింది. నిరుడు 9.60 లక్షల ఎకరాల్లో ఈ సీజన్‌లో 9.82 లక్షల ఎకరాల్లో వరిపంటను రైతులు సాగుచేశారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో మొత్తం వరి సాగు 3.16 లక్షల ఎకరాలు కాగా కరీంనగర్ 2.76, పెద్దపల్లి 2.09, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1.81 లక్షల ఎకరాలుగా నమోదైంది. నాలుగు జిల్లాల్లో 6.06 లక్షల ఎకరాల్లో దొడ్డుగింజ రకాలుండగా 3.76 లక్షల ఎకరాల్లో సన్నగింజ రకాలున్నట్లు అధికారులు గుర్తించారు.

గతంలో ఉమ్మడి జిల్లాలో సన్నాలసాగు లక్ష ఎకరాల్లోపే ఉంటుండగా ఈ సారి రాష్ట్రప్రభుత్వం సన్నగింజ రకాలకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామనటంతో సన్నాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం సేకరించే సన్నగింజ రకాల పేర్లను ఆలస్యంగా వెల్లడించటం, కేవలం వ్యవసాయ వర్సిటీల్లో రూపొందించిన రకాలనే కొనుగోలు చేస్తామనటం, ప్రభుత్వం సూచించిన రకాల విత్తనాలు లభించకపోవటం, సన్నాల సేకరణ, బోనస్ చెల్లింపుపై అనుమానాలతో చాలామంది రైతులు దొడ్డుగింజ రకాలనే సాగుచేశారు. ప్రభుత్వం ముందుగా రకాలు, సేకరణపై స్పష్టమైన ప్రకటన చేసి ఉంటే సన్నాలసాగు మరో లక్షన్నర ఎకరాలకుపై పెరిగే అవకాశముండేది. ప్రస్తుతం ఫైన్ రకాలకు క్వింటాలుకు రూ.2,320, కామన్ రకాలకు రూ.2,300 ధరుండగా సన్నగింజ రకాలకు ఈ ధరకన్నా క్వింటాలుకు రూ.500 అదనంగా బోనస్ చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ప్యాక్స్, ఐకేపీ, డీసీఎంఎస్, రైతుసంఘాలు, ఎఫ్‌పీవోలు తదితరాల ద్వారా ఉమ్మడి జిల్లాలో దాదాపుగా 1,370 కిపైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనుండగా సన్నగింజ, లావుగింజ రకాలకు వేరువేరు కేంద్రాల ద్వారా దాదాపుగా 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించనున్నారు. ముందుగా నాటిన వరిపైరు గొలకదశలో ఉండగా వరి నూర్పిడులను బట్టి అక్టోబరు మొదటి వారం నుంచి కేంద్రాలను తెరచి ధాన్యం సేకరణ చేపట్టనున్నారు. అయితే గాలివానతో గొలకదశలోని వరిపైరు పడిపోవటం, ప్రతికూల వాతావరణంతో సన్నగింజ రకాల్లో చీడపీడల తీవ్రత పెరగటం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.




హుజూరాబాద్ ప్రాంతంలో ఎండాకు తెగులు సోకిన వరిపంట

చీడపీడల వ్యాప్తికి అనుకూలం - వాణి, జిల్లా వ్యవసాయాధికారిణి, జగిత్యాల




ఈ సీజన్‌లో సన్నగింజ రకాల సాగు గణనీయంగా పెరిగింది. విస్తారంగా వర్షాలు కురిసి ఒక్కసారిగా ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గులు, ఉక్కపోత వాతావరణం చీడపీడల వ్యాప్తికి అనుకూలంగా మారింది. సన్నరకాల్లో సుడిదోమలు, తెగుళ్ల తీవ్రత ఎక్కువగా ఉండి దిగుబడులను ప్రభావితం చేసే అవకాశమున్నందున పంటపై ఏవేని అసహజ లక్షణాలుంటే అధికారులు లేదా శాస్త్రవేత్తలతో నిర్ధారించుకుని నివారణ చేపట్టాలి.

దిగుబడులపై ప్రభావం - డాక్టర్ టి.కిరణ్‌బాబు, వ్యవసాయ వర్సిటీ ప్రధాన శాస్త్రవేత్త



బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ 2 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 0.4 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఎకరాకు 15-20 కిలోల పొటాష్‌ను వేయాలి. సుడిదోమల వ్యాప్తి నిరోధానికి యూరియాను ఎకరాకు 20-25 కిలోలే చల్లాలి. దోమల తీవ్రతను బట్టి పొలాన్ని ఆరగట్టాలి, తొలిదశలో బ్యుప్రొఫెజిన్ 1.6 మి.లీ లేదా ఎసిఫేట్ ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5 గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. మొదళ్లపై దోమలు ఎక్కువుంటే డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రాములు లేదా పైమెట్రోజైన్ 0.6 గ్రాములు ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.48 మి.లీ లేదా ఎథిప్రోల్ ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రాముల మందును లీటరు నీటికి కలిపి పొలాన్ని పాయలుగాచేసి మందుద్రావణం మొక్కల మొదళ్లపై పడేలా పిచికారీ చేయాలి.

నవోదయ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



చొప్పదండి, న్యూస్‌టుడే: చొప్పదండి నవోదయ పాఠశాలలో 9,11 తరగతుల్లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మంగతాయారు మంగళవారం ప్రకటనలో కోరారు. 2025-26 సంవత్సరానికిగాను 8వ తరగతి చదువుతున్నవారు 9వ తరగతికి, పదో తరగతి చదువుతున్న వారు 11వ తరగతికి ఈనెల 30 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 8న పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

5 నుంచి బీఈడీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు

కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న బీఈడీ నాలుగో సెమిస్టర్ (రెగ్యులర్, బ్యాక్‌లాగ్) పరీక్షలు ఈనెల 5 నుంచి ప్రారంభమవుతున్నట్లు ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డా.శ్రీరంగప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

కరీంనగర్ క్రికెట్ జట్టు శుభారంభం



కరీంనగర్ కొత్తపల్లి, న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో జరిగిన ఉమ్మడి అంతర్ జిల్లాల అండర్-19 క్రికెట్ టోర్నమెంట్‌లో ఖమ్మం జిల్లా జట్టుపై కరీంనగర్ జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. కరీంనగర్ జట్టు తరఫున తక్షిల్ 51 పరుగులు, రిత్విక్ 33 పరుగులు, బౌలింగ్‌లో అర్షద్ 4 వికెట్లు, విగ్నేష్ 3 వికెట్లు, వంశీ 2 వికెట్లు సాధించారు. అర్షద్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైనట్లు టీం మేనేజర్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పి.మనోహర్‌రావు, తెలిపారు. జట్టు క్రీడాకారులను జిల్లా అధ్యక్షుడు వి.ఆగంరావు, శరత్, తదితరులు అభినందించారు.

యువకుడి దారుణ హత్య

కుటుంబ కలహాలే కారణమా?



విద్యాసాగర్‌రాజు

జగిత్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : జగిత్యాల గ్రామీణ మండలం అంతర్గాంలో మంగళవారం రాత్రి ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. కుటుంబసభ్యులు కనిపించకుండా పోవడంతో కుటుంబ కలహాలే హత్యకు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ కథనం మేరకు.. అంతర్గాంకు చెందిన నన్నపనేని విద్యాసాగర్‌రాజు (35) కొన్నాళ్లు గల్ఫ్‌కు వెళ్లి వచ్చాడు. అవివాహితుడైన ఇతను తల్లిదండ్రులు, సోదరుడు విక్రమ్‌రాజు కుటుంబంతో కలిసి ఒకే ఇంట్లో ఉంటున్నాడు. ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతుండటంతో కుటుంబంలో కలహాలు చోటుచేసుకుంటున్నాయని సమాచారం. మంగళవారం సాయంత్రం ఇంట్లో గొడవ జరిగింది. కొద్దిసేపటికి సందడి లేకపోవడంతో స్థానికులు వెళ్లి చూడగా ఇంటి ఆవరణలో రక్తపు మడుగులో పడి ఉన్న విద్యాసాగర్‌రాజు మృతదేహం కనిపించింది. వెంటనే వారు పోలీసులకు సమాచారమిచ్చారు. జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, సీఐ కృష్ణారెడ్డి, ఎస్‌ఐ సదాకర్ మృత దేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. విద్యాసాగర్‌రాజు తల, మెడపై తీవ్ర గాయాలున్నాయి. పోలీసుల విచారణ సమయంలో అక్కడికి వచ్చిన విక్రమ్‌రాజు తరవాత అక్కడి నుంచి వెళ్లిపోయాడు. విద్యాసాగర్‌రాజు తల్లిదండ్రులు, విక్రమ్‌రాజు భార్య, ఏడాదిన్నర కుమారుడు ఎవరూ ఇంట్లో లేకపోవడంతో కుటుంబ కలహాలే హత్యకు కారణమని అనుమానాలు ఉన్నాయని డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

EENADU Classifieds

REAL ESTATE

LAND FOR SALE

16 Guntas Land Highway Road RK Colony Karimnagar with House and Borewell. Contact ✆ 9848043704, 7780646886.

PLOT FOR SALE

HNK KITS అంబాలరోడ్ ముచ్చర్ల రోడ్ New Hywayకు 100 మీ॥ సమీపంలో 166 & 333 & 466 గజాల ప్లాట్లు అమ్మకానికి కలదు. Ph.No: 9553255936.

KNR, KCR బిల్డింగ్ దగ్గర 50 ఫీ॥ తూర్పు రోడ్, దక్షిణం: 33 ఫీట్ల రోడ్ ఆనుకొని 36 X 50 200 చ. గ. ల ప్లాటు & విద్యానగర్‌లో 2 గుంటల ప్లాటు అమ్మబడును. Cell: 91543 72164, 94403 70154.

JOBS

Suitable B.Sc. Diploma Agriculture and B.Sc. Diploma Horticulture Graduates in Oil Palm Plantation Project in Peddapally District. Salary as per the industry standards for deserving candidates. Cont: 63601 92014.

డిస్ట్రిబ్యూషన్ ఏజెన్సీ కరీంనగర్ నందు పని చేయుటకు డెలివరీ బాయ్ కావలెను. సంప్రదించండి సెల్: 90006 55288.

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 9182260297.

ఇండియన్ మెడికల్ ఏజెన్సీ, కరీంనగర్ IB చౌరస్తాలో పనిచేయుటకు అనుభవంగల అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్, అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. 96765 11605, 96769 09000.

కరీంనగర్ కమాన్ వద్ద గల ప్రముఖ రెస్టారెంట్‌కు వెయిటర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ రిసెప్షనిస్ట్స్, వ్యాలెట్ డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత వసతి, భోజనం. సెల్: 91584 84333.

DSR కన్‌స్ట్రక్షన్స్, సిరిసిల్లలో పని చేయుటకు సూపర్‌వైజర్స్ మరియు వాచ్‌మెన్ కావలెను. Cell: 98662 44233.

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220.

MARKETING/ SALES

అర్చన సెలెక్షన్స్ కరీంనగర్‌లో అనుభవం కలిగిన సేల్స్‌మెన్స్ (6) కావలెను. Ph: 94400 09232.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99590 97631
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80083 42688

Book Your 5 Lines Classified Advertisement for
B & W Rs.490/- Only
Colour Rs. 575/- Only
GST 5% Applicable in Classifieds on any day
For further details Contact:
Karimnagar:
99590 97631
80087 09949

(c) eenadu